TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక :104 | prajadivvs57@gmail. com | ఆదివారం, ఫిబ్రవరి-8 , 2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 4 | వెల : 3/-

విలేఖరులు కావలెను

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...



పాపాల భైరవుడి (కేసీఆర్) చరిత్రను...

## ఎవ్వరూ చెరిపేయలేరు

**వికారాబాద్, పరిగి, తాండూర్‌లకు గోదావరి నీళ్లు పారిస్తాం**

**దళితుడిని సీఎం చేస్తానని వెసం చేసిన చరిత్ర దాగదు**

**మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే**

**వికారాబాద్ జిల్లా పర్యటనలో సీఎం రేవంత్ పిలుపు**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేది మళ్లీ కాంగ్రెస్ పార్టీయేనని సిఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. విరిచ్చిన అధికారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని అంటూ..వికారాబాద్, తండూర్, పరిగి ప్రాంతాలకు గోదావరి జలాలను తరలిస్తామని అన్నారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబే సాక్ష్యం అంటూ హామి ఇచ్చారు. వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నారాయణపూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతిబాట బహిరంగ సభ పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ..మిగతా 2లో

ప్రపంచానికి దిక్సూచిగా...

# అమరావతి క్వాంటం

**వచ్చే 40 ఏళ్ల అవసరాలు దృష్టిలో పెట్టుకుని ఇవన్నీ చేపట్టాం**

**టీసీఎస్, ఐబీఎం, ఎల్అండ్‌టీ ప్రతినిధులతో ఒకట్రెండు నెలల్లోనే ఒప్పందాలు**





**క్వాంటం వ్యాలీ ప్రారంభం దేశంలో గేమ్ చేంజర్**

**క్వాంటం కంప్యూటర్లను ప్రపంచ దేశాలకు ఎగుమతి**

**డిఫెన్స్ ఫైనాన్స్ హెల్త్ రంగంలో విప్లవాత్మక మార్పులు**

**50 లక్షల మంది క్వాంటంను అందిపుచ్చుకోవాలి**

**ఐటీ నిపుణుల్లో 35శాతం మంది తెలుగువాళ్లే**

**ఈ నెల 16 నెలలున్న బిల్ గేట్స్**

**కేంద్ర మంత్రితో కలిసి భూమి పూజ చేసిన చంద్రబాబు**

అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ భవన నిర్మాణానికి కేంద్రమంత్రి జితేంద్రసింగ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. ఆనాడు హైదరాబాద్‌లో హైటెక సిటీ ఏర్పాటుతో టెక్నాలజీ రంగంలో విప్లవం సాధించామని, ఇప్పుడు క్వాంటమ్‌తో మరింత ముందుకు వెళుతున్నామని అన్నారు. ఈ టెక్నాలజీ ద్వారా ఇక్కడి పరిశోధనలు ప్రపంచానికి దిక్సూచి అవతాయనడంలో సందేహం లేదన్నారు. ఇకపోతే రాష్ట్ర భవిష్యత్తు అంతా విద్యార్థులపైనే ఆధారపడి ఉంది. అందుకే నా ఆశలన్నీ వారిపైనే. చరిత్ర రాయాలన్నా, దాన్ని తిరగరాయాలన్నా యువతకే సాధ్యం. మన యువత సాంకేతిక రంగంలో క్వాంటం వేగంతో దూసుకెళ్తోంది. క్వాంటమ్ ప్రాజెక్టుకు ఇప్పుడే శంకుస్థాపన చేసుకున్నాం. భవిష్యత్తులో ..మిగతా 2లో

## పోచారం గల్లా పట్టి అడగండి

**కాంగ్రెస్‌లోకి ఎందుకెళ్లారని ప్రజలంతా ఆయనను నిలదీయాలి**



కాంగ్రెస్ పార్టీలోకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు పోయారో బాన్సువాడ ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో స్వర్ణయుగం నడిచిందని బీఆర్ఎస్ ..మిగతా 2లో

కేసీఆర్‌ను అరెస్టు చేసే

## ధైర్యం లేదా..!

**హామీలు నెర వేర్చలేకపోతే రాజీనామా చెయ్**

**మా భుజాల పైన గన్ను పెట్టి కాలుస్తారు ఎందుకు .. ముస్లింలను ఓటు బ్యాంకుగా చూడొద్దు**

**వారికి ఈ బీసీ రిజర్వేషన్లు అందించాం: కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి**



ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చ లేకపోతే తక్షణమే రాజీనామా చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కేంద్ర మంత్ర కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. చేయవలసిన ముఖ్యమంత్రి హోదాలో ఉండి తనను సాకుగా చూపడం తప్పించుకోవడమే అని విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రివి నీవా నేనా అని ఘాటుగా ప్రశ్నించారు.హార్వర్డ్ వెళ్లొచ్చినా రేవంత్ రెడ్డి హార్డ్ వర్డ్స్ మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తుపాకీ తన భుజం మీద పెట్టి తప్పించుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి అనుకుంటే అంతకంటే అవివేకం ఉండదన్నారు. సంస్కారహీనమైన మాటలు, అడ్డగోలు ఆరోపణలు, రోజుకో కొత్త అబద్ధం, కొత్త వివాదంతో పొద్దు ఎలా తీసుకుంటున్నారని అన్నారు. తనపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలపై స్పందిస్తూ సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. కాళేశ్వరం అవినీతి విషయంలో నన్ను ప్రశ్నించే నైతిక హక్కు ..మిగతా 2లో




ఫోరెన్సిక్ ల్యాబ్‌లో

## భారీ అగ్నిప్రమాదం

**కీలక ఆధారాలు దగ్ధమైనట్లు అనుమానాలు**

**మంటలను ఆర్పిన ఐదు ఫైర్ ఇంజన్లు**

హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని, ఐదు ఫైర్ ఇంజిన్లతో ..మిగతా 2లో

## ఓటుకు నోటు ఆధారాలు తగులబెట్టారు

**ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం**

**ప్రమాదంపై అనుమానాలు వ్యక్తపరిచిన కేటీఆర్**



2

## ప్రపంచంలో మూడవ స్థానానికి చేరుకున్న భారత్

**మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు**

**కౌలాలంపూర్‌లో ప్రధాని మోడీ ప్రకటన**



మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు చేయనున్నట్టు భారత ప్రధానమంత్రి నరేంద్ర వెదీ చెప్పారు. రెండ్రోజుల మలేసియా పర్యటన నిమత్తం శనివారం కౌలాలంపూర్ ..మిగతా 2లో

## బస్తర్‌లో లొంగిపోయిన 51 మంది మావోలు

2

ప్రతి సంవత్సరం...

## 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు

**సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించండి**

**మధిరలో భట్టి విక్రమార్క రోడ్డు షో**

# ప్రతి సంవత్సరం... 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు

**సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించండి మధిరలో భట్టి విక్రమార్క రోడ్డు షో**



రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన,మధ్యతరగతి, విద్యార్థి, యువత, మహిళ ఇలా అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించటంతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి, అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందన్న విషయాన్ని పట్టణ ఓటర్లు గుర్తించి మునిసిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విజ్ఞప్తి చేశారు. శనివారం మధిర పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన ఏర్పాటు చేసిన ఎన్నికల సభలో ప్రసంగించారు. మహిళలను మహాలక్ష్మి లుగా చూడాలన్న ఆలోచనతో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని అధికారంలోకి రాగానే ప్రారంభించామని తెలిపారు. సంవత్సరానికి 20 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు పంపిణీ చేస్తామని ప్రకటిస్తే అంతా నవ్వారు కానీ మేం ఇప్పటికే 27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించామని అసాధ్యం అనుకున్నది సుసాధ్యం చేసి చూపించామని తెలిపారు. పట్టణాల్లోని మహిళా సంఘాలకు మెప్మా ద్వారా శిక్షణ ఇప్పించి పరిశ్రమలు పెట్టించి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. రాష్ట్రంలోని పేద, బలహీన వర్గాల కోసం ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ఆలోచన చేస్తుంది ఎన్నికల ముందు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంలో అనేకమంది నీడ కోసం ఇల్లు కావాలని అడిగారు అధికారంలోకి రాగానే మా ప్రభుత్వం మొదటి దశలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాం ఒక్కో ఇంటికి 5 లక్షలతో నిర్మిస్తున్నాం ఎందుకు గాను 22,500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలపాటు కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు, చేర్పులు మార్పులు చేయలేదు కానీ మేము అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉంటే 1.02 లక్షల కుటుంబాలకు సకాలంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, టీపీసీసీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిరియాల రమణ గుప్తా పాల్గొన్నారు.

# అమెరికాపై భారత్ ఘన విజయం

మొదటి పేజీ తరువాయి...

బరిలోకి దిగిన అమెరికా లక్ష్యాన్ని చేధించడంలో తడబడింది. బౌలింగ్లో మెప్పించినా బ్యాటింగ్లో తేలిపోయింది. శుభం(37), సంజయ్ కృష్ణమూర్తి(37), మిలింద్ (34) మినహా ఎవరూ రాణించలేకపోయారు. భారత బౌలర్లలో సిరాజ్ 3, అక్షర్ పటేల్, అర్ష్దీప్ చెరో 2 వికెట్లు, వరుణ్ చక్రవర్తి ఒక వికెట్ తీశారు.

# టెక్నాలజీ కన్నా వేగంగా చంద్రబాబు ఆలోచనలు

భారతదేశ ఐటీ విప్లవానికి హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్గా నిలిస్తే రాబోయే రోజుల్లో ప్రపంచ 'క్వాంటం విప్లవానికి' అమరావతి ప్రధాన కేంద్రంగా మారుతుందని ఏపీ మంత్రి నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం టెక్నాలజీస్ హబ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన తన మనసులోని మాటను పంచుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. 'క్వాంటం టెక్నాలజీ అంటే ఏమిటో నేను మొదటిసారి చాట్ జీపీటీని అడిగి తెలుసుకున్నాను. కానీ, అప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తు గురించి మాట్లాడుతున్నారు. ఆయన విజన్ ఎప్పుడూ టెక్నాలజీ కంటే ముందే ఉంటుందని కొనియాడారు. అమరావతి నగరం కేవలం పరిపాలనకే పరిమితం కాదని.. అది టెక్నాలజీ, కమ్యూనికేషన్, ఇన్నోవేషన్కు హబ్ అని లోకేష్ స్పష్టం చేశారు. అమరావతిని ప్రపంచంలోని టాప్ 3 'క్వాంటం వ్యాలీ'లలో ఒకటిగా నిలబెట్టడం తమ లక్ష్యమని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఒక 'స్టార్టప్ స్టేట్' అని, అభివృద్ధి కోసం తాము ఎంతో ఆకలితో ఉన్నామని, అందుకే శరవేగంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే 'క్వాంటం వ్యాలీ' అనే వినూత్న ఆలోచనకు మూలకారకులైన కామకోటికి లోకేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హైదరాబాద్ను చంద్రబాబు నాయుడు ఐటీ రంగంలో ప్రపంచ పటంలో నిలిపారని, నేడు అమరావతిని క్వాంటం టెక్నాలజీ ద్వారా గ్లోబల్ మ్యాప్లో అగ్రస్థానంలో నిలుపుతామని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సెమికండక్టర్, క్వాంటం రంగాల్లో వస్తున్న భారీ పెట్టుబడులు ఏపీ యువతకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

# పోచారం గల్లా పట్టి అడగండి

మొదటి పేజీ తరువాయి..

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పేదల కోసం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. కానీ అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ముందుగా కొయ్యగుట్టలో అమర వీరుల స్తూపం వద్ద కేటీఆర్ నివాళులర్పించారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్తో కలిసి ఆయన భారీ బైక ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో కేటీఆర్ పాల్గొన్నారు. కార్నర్ మీటింగ్లో కేటీఆర్ మాట్లాడుతూ పోచారం శ్రీనివాస్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని నమ్మి గెలిపిస్తే ఏం చేశాడని ప్రశ్నించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన తనయులు దోచుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి గతంలో అన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక ఆంబోతు, రెండు దున్నపోతు లంటూ విమర్శించలేదా అని ప్రశ్నించారు. అయినప్పటికీ వెళ్లి రేవంత్ రెడ్డి పక్కకు చేరాడని విమర్శించారు. ఈ సందర్భంగా గతంలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి తిట్టిన తిట్లను ఫోన్లో పెట్టి ప్రజలకు వినిపించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బండ కట్టుకొని బాయిలో దుంకాలె అని మండిపడ్డారు. కాంగ్రెస్లోకి ఎందుకు వెళ్లారో పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని ఓటేసి గెలిపించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని గల్లా పట్టి అడగాలని సూచించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ సిగ్గు తీసిండని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని కేటీఆర్ అన్నారు. తామే బాన్సువాడను మున్సిపాలిటీ చేశామని గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గంలో 10వేల కోట్లతో అభివృద్ధి జరిగిందని వివరించారు. భవనాలు, ఆస్పత్రి, కులసంఘాల భవనాలకు రూ.500 కోట్లు ఇచ్చామని తెలిపారు. 42వేల మందికి ఆసరా పెన్షన్లు, 70 వేల మందికి రైతుబంధు, 14వేల మందికి రైతుబీమా ఇచ్చామని పేర్కొన్నారు. 15 వేల మందికి కళ్యాణ లక్ష్మి, 30 వేల మందికి కేసీఆర్ కిట్లు అందించామని చెప్పారు. ఆ నిధులు అన్నీ కేసీఆర్ ఇచ్చిండని.. పోచారం పీకిందేవి లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్లోకి వెళ్లాక ఒక్క రూపాయి కూడా పోచారం తీసుకురాలేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దని సూచించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేసీఆర్ ఏం అన్యాయం చేశాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వేసే ఎంగిలి మెతుకులకు పోచారం ఎగిరెగిరి పడ్డాడని విమర్శించారు. బాన్సువాడ ప్రజలు గులాబీ జెండా ఎగురాలని అనుకుంటున్నారని అన్నారు. పోచారం లాంటి దొంగలకు సద్దులు కట్టింది చాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు.. మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్ అని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు దండుపాళ్యం బ్యాచ్.. స్టువర్టుపురం దొంగలని ఎద్దేవా చేశారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్తో కలిసి ఆయన భారీ బైక ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని.. వాటిలో ఒక్క హామీనైనా నెరవేర్చిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో తులం బంగారం లేదు స్కూటీలు లేవు.ఆరు గ్యారెంటీలు లేవని విమర్శించారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదని అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్ చెప్పిన నాలుగు వేల పెన్షన్ ఎవరికైనా వస్తుందా అని ప్రశ్నించారు.

# ఓటుకు నోటు ఆధారాలు తగులబెట్టారు

## ఫోరెన్సిక ల్యాబ్లో అగ్నిప్రమాదం

**ప్రమాదంపై అనుమానాలు వ్యక్తపరిచిన కేటీఆర్**

హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక సైన్స్ ల్యాబ్లో జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారు. ఓటుకు నోటు కేసుకు సంబంధించిన వాయిస్ రికార్డింగ్లను, ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం పుట్టించిన తప్పుడు ఆధారాలను కప్పిపుచ్చడానికి చేసిన ప్రయత్నంగా కనిపిస్తుందని సందేహం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స వేదికగా కేటీఆర్ స్పందించారు. కాగా, బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక కూడా ట్విట్టర్ వేదికగా స్పందించారు. మొత్తం ల్యాబ్ కాలిపోతుంది. ఏ ఆధారాలు నాశనం చేశావు అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. నాంపల్లిలోని ఫోరెన్సిక సైన్స్ ల్యాబ్లో శనివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ల్యాబ్లోని మొదటి అంతస్తులో ఉన్న కంప్యూటర్ ల్యాబ్లో తొలుత మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతాదట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ఫైర్ ఇంజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్కు చేరుకుని పరిస్థితిని సవిక్షించారు. ల్యాబ్లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాత ఆస్తి నష్టంపై స్పష్టత వస్తుందని పోలీసులు తెలిపారు.

# టెక్నాలజీ కన్నా వేగంగా చంద్రబాబు ఆలోచనలు

భారతదేశ ఐటీ విప్లవానికి హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్గా నిలిస్తే రాబోయే రోజుల్లో ప్రపంచ 'క్వాంటం విప్లవానికి' అమరావతి ప్రధాన కేంద్రంగా మారుతుందని ఏపీ మంత్రి నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం టెక్నాలజీస్ హబ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన తన మనసులోని మాటను పంచుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. 'క్వాంటం టెక్నాలజీ అంటే ఏమిటో నేను మొదటిసారి చాట్ జీపీటీని అడిగి తెలుసుకున్నాను. కానీ, అప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తు గురించి మాట్లాడుతున్నారు. ఆయన విజన్ ఎప్పుడూ టెక్నాలజీ కంటే ముందే ఉంటుందని కొనియాడారు. అమరావతి నగరం కేవలం పరిపాలనకే పరిమితం కాదని.. అది టెక్నాలజీ, కమ్యూనికేషన్, ఇన్నోవేషన్కు హబ్ అని లోకేష్ స్పష్టం చేశారు. అమరావతిని ప్రపంచంలోని టాప్ 3 'క్వాంటం వ్యాలీ'లలో ఒకటిగా నిలబెట్టడం తమ లక్ష్యమని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఒక 'స్టార్టప్ స్టేట్' అని, అభివృద్ధి కోసం తాము ఎంతో ఆకలితో ఉన్నామని, అందుకే శరవేగంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు ప్రధాని నరేంద్ర వెదీకి, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బస్తర్లో లొంగిపోయిన 51మంది మావోలు

మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్గఢ్ జిల్లా బస్తర్డివిజన్లో 51 మంది మావోయిస్టులు లొంగి పోయారు. వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు ఉంది. వీరంతా బస్తర్ ఎస్పీ జితేందర్ యాదవ్ సమక్షంలో శనివారం లొంగిపోయారు. బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయమైన జగదల్పూర్లో బస్తర్ పాండుమ్ 2026 ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర మంత్రి అమిత్షా రాయపూర్ వచ్చిన రోజునే ఇంత పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించు కుంది. జిజాపూర్ జిల్లాలో 20 మంది మహిళా క్యాడర్తో సహా 30 మంది మావోయిస్టులు లొంగిపోయారని, మరో 21 మంది సుక్మా జిల్లాలో లొంగిపోయారని ఎస్పీ సుందరరాజ్ తెలిపారు. వీరిలో 14 మంది మహిళా క్యాడర్ ఉన్నారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి వైర్లు, జెలటిన్ స్టికలో స్వాధీనం చేసుకున్నామన్నారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు 50 వేల తక్షణ ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పునరావాస చర్యలతో స్వచ్ఛందంగా వీరంతా లొంగి పోయినట్టు చెప్పారు. కాగా, తక్కిన మావోయిస్టు క్యాడర్ కూడా హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలవాలని, వారికి భద్రత, గౌరవంగా జీవించేందుకు అవసరమైన వారికి పునరావసం కల్పిస్తామని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ కోరారు.

## ప్రపంచానికి దిక్సూచిగా...అమరావతి క్వాంటం

మొదటి పేజీ తరువాయి..

ఇక్కడి నుంచే ఉత్పత్తి, సరఫరా చేస్తాం అని వివరించారు. వాజ్పేయి హయాంలో హైటెక్ సిటీ హైదరాబాద్కు గేమ్ ఛేంజర్గా మారింది. కానీ, ఈ క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుంది. ప్రపంచానికి సరికొత్త ఆవిష్కరణలు అందించే అవకాశాలు ఇక్కడే ఉన్నాయి. వచ్చే 40 ఏళ్ల అవసరాలు దృష్టిలో పెట్టుకుని ఇవన్నీ చేపట్టాం అని చంద్రబాబు అన్నారు. దేశానికి సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. క్వాంటమ్ మిషన్ కార్యకలాపాలు ఏపీ నుంచే ప్రారంభం కావాలని కోరా. టీసీఎస్, ఐబీఎం, ఎల్అండ్టీ ప్రతినిధులతో మాట్లాడా. ఒకట్రెండు నెలల్లోనే ఒప్పందాలు పూర్తి కావాలని కంపెనీలను కోరామని అన్నారు. ఈ ఏడాది చివరి నాటికి మొదటి క్వాంటమ్ కంప్యూటర్ రావాలని చెప్పా. ఏప్రిల్ 14న ఇక్కడ మరో రెండు క్వాంటమ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. 2030లోగా 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులు కావాలి. దేశంలోని వందమంది ఐటీ నిపుణుల్లో 35శాతం మంది తెలుగువాళ్లే.

# కెసిఆర్ను అరెస్టు చేసే ధైర్యం లేదా..!

రేవంత్ రెడ్డికి లేదు. కేసీఆర్ను జైలుకు పంపిస్తానన్న మాటలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చాక కేసీఆర్పై ఈగ, దోమ వాలకుండా కాపాడుతున్నారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు ఎవరు అడ్డుకుంటున్నారు రాహుల్ గాంధీ అడ్డుకుంటున్నాడా, కాంగ్రెస్ అధిష్టానం అడ్డుకుంటున్నదా దీనిపై స్పష్టత ఇవ్వాలని నిలదీశారు. బీఆర్ఎస్–కాంగ్రెస్ మధ్య డూప్ డైలాగులు నడుస్తున్నాయి. రాజకీయంగా మోదీని ఎదుర్కోలేక ఇలాంటి డ్రామాలు చేస్తున్నారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతిపై తప్పకుండా చర్యలు తీసుకుంటాం. బిజెపి సత్తా ఏంటో, మోదీ సత్తా ఏంటో చూపిస్తాం అని ఉద్ఘాటించారు. తన వైఫల్యాలకు బాధ్యత తీసుకోకుండా, మా భుజాలపై బందూకు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు రేవంత్ రెడ్డి. ఇదే విధంగా గతంలో కేసీఆర్ కూడా తన అసమర్థతను కేంద్ర ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేశారు. కానీ తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు. మాటలతో మభ్యపెట్టి కాలం గడిపేయాలను కుంటే, రేవంత్ రెడ్డిని ఎవ్వరూ రక్షించలేరని అన్నారు. ముఖ్యమంత్రి పదవికి ఒక గౌరవం, ఒక విలువ ఉంటుంది. కానీ ఆ విలువ ఏమాత్రం పాటించకుండా, గాలి మాటలతో, బాధ్యతలేని వ్యాఖ్యలతో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు.కేసీఆర్పై చర్యలు తీసుకునే ధైర్యం లేకపోతే, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలి. కానీ సీఎం పదవిలో ఉండి, ఆ బాధ్యతను ఇతరుల మీదకు నెట్టడం సమంజసం కాదు అన్నారు. రేవంత్ రెడ్డి తన వైఫల్యాలకు బాధ్యత తీసుకోకుండా, మా భుజాలపై బందూకు పెట్టి బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు రేవంత్ రెడ్డి. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల అవినీతి, అక్రమాలపై తప్పకుండా చర్యలు తీసుకుంటాం. బీజేపీ సత్తా ఏంటో, మోదీ నాయకత్వం ఏంటో మేం అధికారంలోకి వచ్చిన తర్వాత చూపిస్తాం అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఫోరెన్సి ల్యాబ్ అగ్నిప్రమాదంపై స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్లో జరిగిన అగ్నిప్రమాదంపై ఇప్పటివరకు ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఆ ల్యాబ్లోని కంప్యూటర్లలో వందలాది కేసులకు సంబంధించిన కీలక డేటా, టెక్నికల్ ఎవిడెన్స్, ఫోరెన్సిక్ ఎవిడెన్స్ నిల్వ ఉన్నాయని సమాచారం. ఇది అత్యంత తీవ్రమైన విషయం. ముఖ్యంగా ఓటుకు నోటు కేసు, ఫోన్ ట్యాపింగ్ కేసు వంటి హైప్రొఫైల్ కేసులకు సంబంధించిన డిజిటల్ ఎవిడెన్స్ అక్కడ ఉందా? లేదా? అన్నది ప్రభుత్వం వెంటనే ప్రజలకు చెప్పాలి డిమాండ్ చేశారు. అందులో టెక్నికల్ ఎవిడెన్సీ, ఫోరెన్సిక్ ఎవిడెన్సీ ఉందా లేదా అనేది స్పష్టంగా ప్రకటించాలి. ఉంటే బ్యాకప్ ఉందా లేదనేది ప్రకటించాలి. ఇలాంటి హై లెవల్ కేసులకు సంబంధించిన ఆధారాలు ఒకే చోట ఉండి, అదే చోట అగ్నిప్రమాదం జరగడంపై అనేక ప్రశ్నలు ప్రజల్లో ఉత్పన్నమవుతున్నాయి. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అధికారికంగా, బాధ్యతతో స్పష్టమైన ప్రకటన చేయాలి. హేట్ స్పీచ్ చట్టం కింద చర్యలు తీసుకోవాలనుకుంటే ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైనే చర్యలు తీసుకోవాలి. హిందూ దేవుళ్లను అవమానించడం, ముస్లిం అంటే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ అంటే ముస్లిం అని.. అనేక సార్లు హేట్ స్పీచ్ ఇచ్చింది రేవంత్ రెడ్డియే. ముందుగా ఆయన హేట్ స్పీచ్ ఇవ్వకుండా నియంత్రణ చేసుకోవాలి అని మండిపడ్డారు.తన ప్రభుత్వంలో మంత్రివర్గ సహచరులు వివిధ ప్రాజెక్టులు, కాంట్రాక్టుల విషయంలో ఎలా కొట్టుకుంటున్నారో ప్రజలందరికీ తెలుసు. ఆ అంతర్గత కుమ్ములాటల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే రేవంత్ రెడ్డి ఈ డ్రామాలు చేస్తున్నారని వివరించారు. తెలంగాణ దురదృష్టం ఏమిటంటే కాంగ్రెస్ అయినా, బీఆర్ఎస్ అయినా అధికారంలో ఉన్న పార్టీ మజ్లిస్ కనుసైగల్లో పాలన చేయడమేనని ఆరోపించారు. బీఆర్ఎస్–కాంగ్రెస్ పార్టీలు ఎంఐఎం పార్టీకి బానిసలుగా వ్యవహరిస్తున్నాయి. గతంలో అసదుద్దీన్ ఓవైసీ తానే చెప్పాడు – కారు ఎవరున్నా స్టీరింగ్ తన చేతిలోనే ఉంటుందని. ఈరోజు అక్బరుద్దీన్ కూడా బీఆర్ఎస్ అయినా, కాంగ్రెస్ అయినా తన కాళ్ల దగ్గర ఉండాల్సిందేనని అంటున్నాడు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని మంటగలపడమేనని దుయ్యబట్టారు.



# ఎల్లంపేటలో బిఆర్ఎస్ నేతల ఇంటింటి ప్రచారం

**బిఆర్టియు జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్**

మేడ్చల్ ఫిబ్రవరి 7(నిఘా న్యూస్)

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని డబిల్ పూర్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డబిల్ పూర్ లోని 13వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి రాజ మల్లారెడ్డికి మద్దతుగా బి ఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి తమ అభ్యర్థులను గెలిపిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పరమేష్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ వినోద్, బిఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల దయానంద్, ప్రవీణ్ రమేష్, సురేష్, శివరాజు, లింగేశ్వర్, భాను చందర్, అరుణ్, షీలా ఫోమ్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సిరాజుద్దీన్, శ్రీనాథ్, ప్రవీణ్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాపాల భైరవుడి (కేసీఆర్) చరిత్రను... ఎవ్వరూ చెరిపేయలేరు

మొదటి పేజీ తరువాయి...

మంజూరైన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ తన స్వార్థం కోసం అటకెక్కించారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాకు 3 టీఎంసీల గోదావరి జలాలను అందిస్తే లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చేవేనని, కానీ కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల జిల్లా రైతాంగం బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ లక్ష కోట్లు వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడు ఏళ్లలోనే 'కూలేశ్వరం'గా మారిందని, ఆ ప్రాజెక్టు నిధులతో ఆయన కుటుంబ సభ్యులు ఫామ్ హౌసులు కట్టుకుని వ్యాపారాలు చేసుకున్నారని ఆరోపించారు. తాండూరు, పరిగి , వికారాబాద్ ప్రాంతాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను సరిదిద్దుకుంటూ తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం ముందుకు వెళుతోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్లుగా ఉన్న మోదీ రాష్ట్రానికి చేసిందేవి లేదని విమర్శించిన ఆయన, బీజేపీ , బీఆర్ఎస్ పార్టీల మధ్య 'చీకటి ఒప్పందాలు' ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ కార్యకర్తలు తమ బీ–ఫామ్లను బీఆర్ఎస్ ఆఫీసుల నుండి తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేస్తూ, గల్లీలో పనిచేసే నాయకుడిని చూసి కాకుండా ఢిల్లీలో ఉండే పెళ్లి పెద్దను చూసి ఓట్లు వేయడం ఏమిటని ప్రజలను ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి పలు కీలక ప్రకటనలు చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణను త్వరలోనే పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. మక్తల్, నారాయణపేట , కొడంగల్ నియోజకవర్గాలకు కృష్ణా జలాలను తరలించి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ రోడ్డు పూర్తి కాకపోవడం వల్ల జరిగిన ప్రాణనష్టానికి కేసీఆర్, సబితా ఇంద్రారెడ్డిలే బాధ్యులని విమర్శించిన రేవంత్ రెడ్డి, ప్రస్తుతం కోర్టు కేసులను పరిష్కరించి ఆ రోడ్డు పనులను వేగవంతం చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో రీజనల్ రింగ్ రోడ్డు , రేడియల్ రోడ్లు రాబోతున్నాయని, వికారాబాద్ త్వరలోనే ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చరిత్రను తాను చెరిపేయాలని చూస్తున్నానని కేటీఆర్, హరీష్ రావు చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ దొంగ పాస్పోర్టుల చరిత్ర, దొంగ నోట్ల వ్యవహారం , దళితుడిని సీఎం చేస్తానన్న దొంగ హామీల చరిత్ర తెలంగాణ ఉన్నంత కాలం చెరిగిపోదని, ఆ 'పాపాల భైరవుడి' చరిత్ర ప్రజలకు గుర్తుండేలా చేసే బాధ్యత తనదని ఆయన వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ లాంటి చిల్లర పనులకు నోటీసులు ఇవ్వక ఏం చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి హామీలను అమలుభాజపా అభ్యర్థుల బీఫామ్లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి చేశామని గుర్తు చేస్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విషం చిమ్మే పాములకు మళ్ళీ పాలు పోయకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తెలిపారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. అప్పులున్నా, ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి. బీఆర్ఎస్ను ప్రజలు బొందపెట్టారు. కాంగ్రెస్తో పోరాడటం మావల్ల కాదని భాజపాతో బీఆర్ఎస్ కలిసిపోయింది. భాజపా అభ్యర్థుల బీఫామ్లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, భాజపా ప్రయత్నించలేదు. ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, భాజపా నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదు. అడగకుండానే ప్రజలు ఓటేసేవారు. ఓట్లు కావాలి కానీ, ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్రెడ్డి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడినని చెప్పుకొని కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాలకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది అని సీఎం హామీ ఇచ్చారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, కల్లకుంట్ల కిషన్ రావు గుర్తు పెట్టుకోండి తెలంగాణలో మళ్లీ గెలిచేది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐదేండ్ల కోసం ఎన్నికైనం.. మరో ఐదేళ్లు పదవిలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లు పవర్లో ఉన్న బీఆర్ఎస్.. 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ఏనాడు మన సమస్యలని పట్టించుకోలేదని విమర్శించారు. మూసీ నది ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డు కుంటున్నాయని ఆరోపించారు. అభివృద్ధి పనులకు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ పేరుతో పెళ్లాం మొగుళ్ల మాటలు కుడా విన్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అనైతిక పనులు, తప్పులు చేస్తే నోటీసులు ఇవ్వకపోతే ఏం చేస్తారని ప్రశ్నించారు. దళితలను సీఎం చేస్తానన్న వి చరిత్రను నేనేలా తూడ్చుతానని, కేసీఆర్ తెలంగాణ ద్రోహిగా మిగిలిపోతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మొఖం చెల్లకే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదని విమర్శించారు. రెండేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చాం. గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా ఆలోచించి ఓటేయాలని సూచించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్, మంత్రి శ్రీధర్బాబు స్థానిక నేతలు సభలో పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా సమన్వయం చేసుకోవాలి

-





**అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**

**- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**- ఆర్ఓలు, ఏఆర్ఓలు, కౌంటింగ్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలకు ఐడీఓసీలో పీపీటీ ద్వారా శిక్షణ**

**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి -07 ప్రజా దివాస్** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన మున్సిపల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు సమన్వయం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ విధులపై ఆర్ఓలు, ఏఆర్ఓలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు.కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సిరిసిల్ల, వేములవాడలోని సీ నారాయణ రెడ్డి కళామందిరంలో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. కౌంటింగ్ రోజున ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కించాలని సూచించారు. అనంతరం వార్డుల వారీగా ఓట్లు లెక్కించాలని, రౌండ్ల వారీగా పూర్తి అయిన తర్వాత ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అనుమతి ఉన్న అధికారులకు మినహా ఎవరికీ మొబైల్ ఫోన్లు కౌంటింగ్ కేంద్రాల్లోకి తీసుకువెళ్ళ కూడదని స్పష్టం చేశారు. పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు.ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకా లను తూచా తప్పకుండా పాటిస్తూ లెక్కింపు జరిగేలా చూడాలని సూచించారు. సంబంధిత రిపోర్ట్ లు ఎప్పటి కప్పుడు పంపాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ అధికారులు, సిబ్బంది తమకు నిర్దేశించిన విధుల పై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ట్రైనర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ భద్రతపై విద్యాసంస్థలు, పని ప్రదేశాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు: జిల్లా షీ టీమ్

**సోషల్ మీడియాలో అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.**





**రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 7 ప్రజా దివాస్** జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే గారి సూచనల మేరకు జిల్లా షీ టీమ్ ప్రతి రోజూ విద్యాసంస్థలు, మహిళలు పని చేసే ప్రదేశాలను సందర్శిస్తూ గుడ్ టచ్ / బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో చట్టం, షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది.ఈకార్యక్రమంలో భాగంగా రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను షీ టీమ్ బృందం ఈరోజు సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించి, వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని,నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని , ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని సూచించారు.సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని,గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, వీరయ్య, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్‌తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలి

**పోలింగ్, కౌంటింగ్ కు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి**

**అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ సదుపాయం**

**పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలి**

**మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు**

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**ఆర్డీవోలు, నోడల్, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష**



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి -07 ప్రజా దివాస్** మున్సిపల్ ఎన్నికల మొత్తం ప్రక్రియ ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఈ నెల 11 వ తేదీన మున్సిపల్ ఎన్నికల పోలింగ్, 13వ తేదీన కౌంటింగ్ చేయనున్న నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం ఆర్డీవోలు, నోడల్, ఎన్నికల విభాగం అధికారులతో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎన్నికలకు 48 గంటల ముందు ప్రచారం నిలిపివేయాలని తెలిపారు. ఓటర్ స్లిప్పు పంపిణీ చేయాలని సూచించారు. ఈ నెల 10వ తేదీన సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో, వేములవాడ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది హాజరు పరిశీలన, వాహనాల పార్కింగ్, ఎన్నికల సామగ్రి పంపిణీ ఇతర పనులకు నోడల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బందికి టిఫిన్, భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన వాహనాల్లోనే వెళ్లాలని స్పష్టం చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందని, పోలింగ్ కేంద్రం బయట ఒక సీసీ కెమెరా ఉండాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులు వెళ్ళేందుకు ర్యాంప్, పోలింగ్ అధికారులు, సిబ్బందికి కనీస వసతులు కల్పించాలని సూచించారు. పోలింగ్ ముగిసిన తర్వాత సామగ్రి, బ్యాలెట్ పేపర్లు, పీఓ డైరీ ఇతర సామగ్రి సిరిసిల్ల, వేములవాడలో సినారే కళామందిర్లో ఏర్పాటు చేసే రిసెప్షన్ సెంటర్లో అప్పగించాలని వివరించారు. పోలింగ్ కేంద్రం వద్దకు మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ వివరాలు తెలియజేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు. బ్యాలెట్ పేపర్ బాక్స్ లు స్ట్రాంగ్ రూంలో భద్రపరచాలని, పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కౌంటింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, లోనికి అధికారులు, సిబ్బంది, గుర్తింపు కార్డు ఉన్న ఏజెంట్లు మినహా ఎవరికీ అనుమతి లేదని స్పష్టం చేశారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కించాలని, తర్వాత మిగితా ఓట్లు లెక్కించాలని తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియ మొత్తం ముగిసే వరకూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, నోడల్ అధికారులు శ్రీనివాసాచారి, గీత, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, అధికారులు ప్రవీణ్, మీర్జా ఫసహత్ అలీ బేగ్, అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రం పరిశీలన**




**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి - 07 ప్రజా దివాస్** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విధులకు హాజరయ్యే వారు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ కోసం సిద్ధం చేసిన ఫారాలను పరిశీలించారు. అక్కడ ఉన్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని, 8వ తేదీ ఆదివారం కూడా ఓటు హక్కు వినియోగించుకో వచ్చని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేవారు సంబంధిత ఫారాలు అన్ని జత చేసి తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు.పరిశీలనలో నోడల్ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టుకున్న సిరిసిల్ల పోలీసులు.

**19,008/- రూపాయల విలువ గల(17.28లీటర్ల) మద్యం, ద్విచక్ర వాహనం, ఫోన్లు సీజ్ నలుగురుపై కేసు నమోదు.**

**మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అక్రమ మద్యం, డబ్బు రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవు.**

**వివరాలు వెల్లడించిన సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కే.కృష్ణ.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 7 ప్రజాదివాస్** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల ను ప్రలోభ పెట్టడానికి 19008/-మద్యాన్ని, మోటర్ సైకిల్ ఒక ఫోన్ లను స్వాధీనం చేసుకున్నామని పట్టణ సిఐ కృష్ణ వివరాలను వెల్లడించారు. ఈసందర్భంగా ఇన్స్పెక్టర్ కృష్ణ మాట్లాడుతూ...మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభ పెట్టడానికి మద్యం ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం మేరకు సిరిసిల్లలోని సుభాష్ నగర్ కి వెళ్ళగా నిందితుడు రాచమల్లు రాము అనే వ్యక్తి శనివారం తన మోటార్ సైకిల్ పై 19,008/-రూపాయలు విలువగల రాయల్ స్టాగ్ విస్కీ 180 ఏం. ఎల్ (96) మద్యం సీసాలను పెట్టుకొని 5వ వార్డ్ ఓటర్లలకు పంచడానికి వెళుతున్నడని ఈ మద్యం సీసాలు 5వ వార్డ్ నుండి బి ఆర్ ఎస్ పార్టీ తరుపున పోటి చేస్తున్న దార్నం అరుణ,దార్నం లక్ష్మినారాయణ గురించి తన భర్త దార్నం లక్ష్మినారాయణ మద్యం సీసాలను పంచుటకి తేమ్మనగా తిసుక వెల్తున్నని చెప్పగా పంచుల సమక్షంలో మద్యం సీసాలను, మోటార్ సైకిల్ ను స్వాదినం చేసుకొని నిందితుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించనైనది అని తెలిపినారు.

**ఓటర్లను ప్రలోభ పెడితే చర్యలు తప్పవు...**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**నిందితుల వివరాలు:...**

1. దార్నం అరుణ, దార్నం లక్ష్మినారాయణ, సుభాష్ నగర్ సిరిసిల్ల. 2. దార్నం లక్ష్మినారాయణ, సుభాష్ నగర్ సిరిసిల్ల. 3. మల్లికార్జున వైన్స్ పాత బస్టాండ్ సిరసిల్ల. 4.రాచమల్లు రాము, దేవదాస్, 26 సం లు, తీ/శీ సుభాష్ నగర్ సిరిసిల్ల..

**స్వాదినపరుచుకోన్నవి..**


1.రాయల్ స్టాగ్ విస్కీ -180 ఏం ఎల్ మద్యం సీసాలు (96),2. మోటార్ సైకిల్ టీ ఎస్ 23 ఏ 6196.
3. ఒక స్మార్ట్ ఫోన్. లు సిరిసిల్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



# అధికార పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే మున్సిపాలిటీ అభివృద్ధి

**- 28 వ వార్డు లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి గడప గడప ప్రచారం**

**- 28 వ వార్డులో నూకల రామ్మోహన్ రెడ్డిని గెలిపించాలంటూ ఓటర్లకు విజ్ఞప్తి**



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 7 ప్రజాదివాస్** అధికార పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే మున్సిపల్ అభివృద్ధి సాధ్యమని పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. ఏ దూలపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 28 వ వార్డులో కాంగ్రెస్ ప్రచార విస్తృతంగా నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి గడప గడప ప్రచారం చేస్తూ 28 వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నూకల రామ్మోహన్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలం టూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ప్రజల నుండి విశేష స్పందన కనిపించింది. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ వార్డులలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులని గెలిపించాలని వారు కోరారు. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా వార్డులో అనేక సమస్యలు నెలకొన్నాయని, పేర్కొన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ప్రజలకు ఇచ్చిన హామీలను ఎన్ని అడ్డంకులు వచ్చినా నెరవేరుస్తు న్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. దానిలో భాగంగానే ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు తెలంగాణ మహిళా మణులకు ఉచిత బస్సు సౌకర్యం, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, రైతు భరోసా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర, సన్నాలకు 500 బోనస్, రేషన్ కార్డ్ పేదలకు సన్న బియ్యం పంపిణీ, ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు వడ్డీ లేని రుణాలు, క్యాంటీన్లు అనేక కార్యక్ర మాలు చేపట్టిందన్నారు. అదేవిధంగా వార్డుల్లో పేరుకుపోయిన సమస్యలను వార్డు కౌన్సిలర్ల గెలుపు అనంతరం ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరి ష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కావున వార్డు ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను గుర్తించి కాంగ్రెస్ అభ్యర్థి నూకల రామ్మోహన్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించి, ము న్సిపల్ అభివృద్ధికి ప్రజలు సహకరిం చాలని ఆయన కోరారు.

# 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎంఏ నదీమ్, ను భారీ మెజార్టీతో గెలిపించండి

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని పెద్దపల్లి ని సుందరంగా తీర్చిదిద్దుకుందాం: ఎంఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు**



**పెద్దపల్లి ఫిబ్రవరి 07(ప్రజాదివాస్** పెద్దపల్లి పట్టణం 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎంఏ నదీమ్, ఎమ్మెల్యే విజయరమణారావు బహిరంగ సభలో వార్డు ప్రజలు కరత్వాల ధ్వనులతో నదీము గెలుపు విజయకేతనంతో జేజేలు కొట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో పెద్దపెల్లి నీ వాడవాడలా సుందరంగా తీర్చి దిద్దడానికి అవకాశం ఉంటుందని 9వ వార్డులోని ప్రజలందరికీ మౌలిక సదుపాయాలు కల్పిస్తూ రోడ్లు డ్రైనేజీలు పేదవారికి పక్కాఇండ్లు ప్రతి ఒక్కరికి సహకారాలు అందిస్తూ అందుబాటులో ఉంటూ పనిచేస్తాడు .కాంగ్రెస్ అభ్యర్థి ఎంఏ నదీమ్ చేయి గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించండి .మరిన్ని నిధులు తీసుకొచ్చి పెద్దపల్లి పట్టణం వాడ వాడలో అభివృద్ధికి తోడ్పడుదాం అని తెలిపారు.కాన్సిలర్ అభ్యర్థి 9 వ వార్డు ఎమ్ ఎ నదీమ్ గెలుపు ఆదిక్యాంలో ముందున్న వార్డ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మన 9వ వాడలో మీ అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను అమలు పరుస్తూ డ్రైనేజీ రోడ్లు త్రాగునీరు సమస్యలను మెరుగుపరుస్తూ నూతన కార్యక్రమాలు చేపడుతూ వాడ అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ విజయ రమణ రావు బలపరిచిన నన్ను ఎమ్ ఎ నదీమ్ మాకు మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటరు మహాశయులను వేడుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రభుత్వంలో రైతులకు కొత్త పాసు బుక్కులు లేవాయే

**పాసు పుస్తకాలు లేక రైతుల ఇబ్బందులు బ్యాంకులో క్రాప్ లోన్లు ఇవ్వరు**




**కాల్వ శ్రీరాంపూర్. ఫిబ్రవరి 07(ప్రజాదివాస్** ప్రస్తుతం ఉన్న ప్రజా పాలన ప్రభుత్వం అనేది పేరుకు మాత్రమే ప్రజా పాలన కానీ లోపల చూస్తే ఏమి లేదు అను విధంగా ఉందని శ్రీరాంపూర్ మండల ప్రజలు వాపోతున్నారు.. ప్రస్తుతం గత కొన్ని నెలల నుండి రైతులు తమ తల్లి తండ్రి వద్ద నుండి కానీ ఆయా గ్రామాల రైతుల వద్ద నుండి కానీ భూములు కొనుగోలు చేస్తూ ప్రజా పాలన ప్రభుత్వానికి ఆదాయం సమకూరుస్తున్నారు కానీ రైతులకు మాత్రం ఎటువంటి మేలు జరగడం లేదు అని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్లకు అప్పులు చేసి భూములను వీరాసత్, గిఫ్ట్, కొనడం వంటి క్రయ విక్రయాలు చేస్తున్నారు. కానీ చాలా మందికి పాస్బుక్కులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. పాసు పుస్తకాలు ఉంటేనే పంట రుణాలు ఇస్తాము అని సంబంధిత బ్యాంకర్లు అంటున్నారు అని పలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ప్రభుత్వానికి స్థానిక నాయకులకు విన్నవించిన ఎటువంటి ప్రయోజనం కనబడటం లేదు అని గత ప్రభుత్వంలో రిజిస్ట్రేషన్ అయిన వెంటనే పాసుపుస్తకాలు వారం రోజులలో పోస్టు ద్వారా తమ ఇంటికి వచ్చేవి అని ప్రజా పాలన ప్రభుత్వం అనే చెప్పుకునే ప్రభుత్వానికి ఎందుకంత కక్ష అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఓట్లు వస్తే రైతులు గుర్తొస్తారు కానీ సమస్యలు వస్తే మేము గుర్తుకురామా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులకు రైతుల పక్షాన స్థానిక ప్రజా ప్రతినిధులు అండగా ఉండి పాసుపుస్తకాలు లేకున్నా రైతులకు రుణాలు అందే విధంగా చూస్తారని పలువురు కోరుకుంటున్నారు.

# మంత్రి అండతో అభివృద్ధి పరుగులు..

**- సంక్షేమం, మౌలిక సదుపాయాలు కల్పిస్తా..**

**--గెలుపు దిశగా కాంగ్రెస్ 18 వ వార్డు అభ్యర్థి పొందురి అరుణ**

**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 7 ప్రజాదివాస్** ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన18 వ వార్డ్ అభ్యర్థి పొందురి అరుణ ప్రచారంలో రాకెట్లో దూసుకవెళ్తున్నారు. ఎన్నికల్లో ఆమె గెలుపుకు దాదాపుగా సానుకూల పరిస్థితులు కనబడుతున్నాయి. రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో జోనల్ ఇన్చార్జి బండి జగదీష్ గ్రామ శాఖ అధ్యక్షులు మరియు మాజీ సర్పంచ్ పల్లెర్ల పాండు సహకారంతో మున్సిపల్ ను అభివృద్ధి చేస్తానని ఆమె హామీ ఇస్తున్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యం ఇవ్వడంతో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. అరుణ గెలుపు ఖాయమైందని వార్డు ప్రజలు చర్చించుకుంటున్నారు. హస్తం గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటే సేవ చేసుకుంటారని భరోసా కల్పిస్తున్నారు. ప్రతి ఒక్కరికి కుటుంబంలో అన్నవలె అండగా ఉంటానని, ఆపద వస్తే ఆదుకునేందుకు అందరికంటే ముందు ఉంటానని, అవకాశం కల్పించాలని ప్రజాసేవ కు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. వార్డు ప్రజలంతా ఆమె గెలుపుకై ప్రచారాన్ని ముమ్మరం చేయడం విశేషం.ఆమె చేస్తున్న ప్రచారాన్ని చూస్తుంటే మంథని మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో కాంగ్రెస్ జెండా రెపరెపలాడడం ఖాయమని వార్డు ప్రజలు బలంగా నమ్ముతున్నారు.



# పెగడపల్లి కునారం గ్రామంలో పశు వైద్య శిబిరానికి అపూర్వస్పందన





**కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరి 07(ప్రజాదివాస్ )** మండలంలోని పెగడపల్లి కునారం గ్రామాలలో పశువైద్య శిబిరానికి అపూర్వ స్పందన వచ్చింది ఈ కార్యక్రమాన్ని న్యూట్రిషన్ ప్రొఫెసర్ డాక్టర్ నళిని ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ అమృత్ కుమార్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవళిక డాక్టర్ సత్యనారాయణ డాక్టర్ జూనియర్ రెహమాన్ స్థానిక సర్పంచులు రమేష్ మంతెన రాజయ్య తో కలిసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో 343 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు 176 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ 8 పశువులకు శాస్త్ర చికిత్సలు చేశారు ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ పాడి పరిశ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక లాంటిదని రైతులు తమ పశు వుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి వహించాలని ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లు పత్తి శ్రీనివాసరెడ్డి ,తిరుపతి, జ్ఞానకాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ దినేష్, పశు వైద్యులు డాక్టర్ సురేష్ ,డాక్టర్ సునీత గౌడ్, అశోక ,పాషా ,సురేష్ ,నక్కల శ్రీనివాస్, గోపాలమిత్ర వంశీ, సారయ్య, రవీందర్ కళాశాల విద్యార్థులు 40 మంది పాల్గొన్నారు

# ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతా

**25 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కడవ నవీన్ కుమార్**



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 7 ( వెలుగు నిఘా)** కౌన్సిలర్ గా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించడానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మం త్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆశీస్సులతో ఏ దూలపురం మున్సిపాలిటీ 25 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గా పోటీ చేస్తున్నట్లు నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహ కారంతో రాజకీయంగా ప్రజల ముందుకు వస్తున్నానని తెలిపారు. మంత్రి సహాయ సహకారాలతో 25 వ వార్డును ఎదులాపురం మున్సిపాలి టీలోనే నెంబర్ వన్ వార్డుగా తీర్చిదిద్దే బాధ్యతనాదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని ఓటరు ఉండడంటే అతిశయోక్తి కాదు అనే తరహాలో ప్రజల కోసం పనిచేస్తానని అన్నారు. వార్డులోని డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు కల్పిస్తానని కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. ప్రజలు మద్దతు ఇచ్చి గెలిపించగలరని ఓటర్లను అభ్యర్థించారు.

# ప్రచారంలో విద్యార్థుల రాజకీయ పార్టీ దూకుడు

**32వ డివిజన్ లో గడపగడపకు ప్రచారం**



**గోదావరిఖని ఫిబ్రవరి 7 ప్రజాదివాస్** రామగుండం మున్సిపల్ ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ 32వ డివిజన్లో విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థి మానాల కవిత భవాని శంకర్ ఉద్ధృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అన్నపూర్ణ కాలనీ ప్రాంతంలో గడపగడపకు తిరుగుతూ ఓటర్లను కలుసుకుని వారి సమ స్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రామగుండంలో నిజ మైన మార్పు విద్యార్థుల రాజకీయ పార్టీతోనే సాధ్యమని ప్రజలు గుర్తిం చాలన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరా రు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్నికల ప్రణాళిక చైర్మన్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మన్మోహన్ తమ్మెర, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్రీనివాస్‌తో పాటు మహిళా నాయకులు, పలు డివిజన్ల అధ్యక్షులు పాల్గొన్నారు.